AKSHARA TODAY
అక్షర టుడే
TOWARDS... TRUTH. TRUST. TREND
www.aksharatoday.in

నేతల మధ్య మాటల యుద్ధం

2

2

ఎల్లారెడ్డిపై బీజేపీ జెండా ఎగరాలి

యువత వ్యసనాలకు బానిసలు కావొద్దు

అక్షరటుడే, బాల్కొండ : యువత వ్యసనాలకు బానిస కాకుండా మంచి నడవడికతో జీవితం ముందుకు సాగాలని ఎస్సై శైలేందర్ సూచించారు. బాల్కొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్సై ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. లక్ష్య సాధనకు క్రమశిక్షణ ఎంతో అవసరమని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇప్పటినుంచే ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని దానికి అనుగుణంగా చదువుతూ భవిష్యత్తులో మంచి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు.

నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన అబ్జర్వర్

అక్షరటుడే, ఇందూరు: మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు సీహెచ్ సత్యనారాయణ రెడ్డి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, హెల్త్‌డెస్క్ పనితీరును క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని 13, 14, 15 డివిజన్ల నామినేషన్ల స్వీకరణ కేంద్రంతో పాటు అర్సపల్లి వాటర్ ట్యాంక్ జోన్ ఆఫీసులను అబ్జర్వర్ పరిశీలించారు. అనంతరం బోధన్, ఆర్మూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, బీడీఎల్ మండల పరిషత్ కార్యాలయాలను సందర్శించి, నామినేషన్ల స్వీకరణ తీరును గమనించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్ల సన్నద్ధతపై అధికారులతో ఎన్నికల సాధారణ పరిశీలకుడు సత్యనారాయణ చర్చించారు. అబ్జర్వర్ వెంట బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్‌లు ఉన్నారు.

బోధన్‌లో..

అక్షరటుడే, బోధన్: పట్టణంలో ఏర్పాటు చేసిన రెండు నామినేషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ సెంటర్లను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోతో కలిసి పరిశీలించారు.

పోలింగ్‌కు ముందస్తుగానే ఏర్పాట్లు పూర్తి చేయాలి: కామారెడ్డి ఇన్‌ఛార్జి కలెక్టర్

అక్షరటుడే, కామారెడ్డి: మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఇన్‌ఛార్జి కలెక్టర్ బలా త్రిపాఠి ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ఇప్పటి వరకు అందిన నామినేషన్ల సంఖ్య, నియమించిన ఆపరేటర్ల వివరాలు, అభ్యర్థుల సంఖ్య, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాల ఏర్పాటు, శిక్షణ తరగతుల నిర్వహణ వివరాలను ఇన్‌ఛార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వెబ్‌కాస్టింగ్ సదుపాయం, ప్రింటింగ్ ప్రెస్ వివరాలు, బ్యాలెట్ బాక్స్‌ల సరఫరా తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో గత బుధవారం నుంచి మూడు రోజులుగా నామినేషన్ల స్వీకరణ జరుగుతోందన్నారు. ప్రక్రియను ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అధికారులకు ఇలా త్రిపాఠి సూచించారు. నామినేషన్ల స్క్రూటినీ తేదీ 31న తేదీ కాగా, తదుపరి పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డీవో వీణ, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, తహశీల్దార్ జనార్దన్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో మరో ఘట్టం ముగిసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నామినేషన్ల పర్వం పూర్తయింది. ఒక్కో పార్టీ నుంచి భారీగా ఆశావహులు నామినేషన్లు దాఖలు చేశారు. ఏడు మున్సిపాలిటీలతో పాటు నగరపాలక సంస్థలో వందల సంఖ్యలో నామినేషన్లను వేశారు. చివరి రోజు నామినేషన్ సెంటర్లు దరఖాస్తుదారులతో కోలాహలంగా మారిపోయాయి.

– అక్షరటుడే, ఇందూరు/కామారెడ్డి

ముగిసిన నామినేషన్ల పర్వం

- చివరి రోజు కోలాహలంగా సెంటర్లు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీగా దరఖాస్తులు
- బీఫాంలపై అభ్యర్థుల్లో ఉత్కంఠ

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ నగరపాలక సంస్థతో పాటు ఆర్మూర్, బోధన్, బీడీఎల్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ కూడా ముగిసింది. మొదటి రోజు నామమాత్రంగానే నామినేషన్లు వచ్చినా.. చివరి రెండు రోజులు జోరందుకున్నాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంతో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు నామినేషన్లు దాఖలు చేశారు. అత్యధికంగా కాంగ్రెస్, బీజేపీ నుంచి నామినేషన్లను వేశారు. ఒక్కో పార్టీకి ఒక్కో డివిజన్ నుంచి సుమారు 10 నుంచి 15 మంది ఆశావహులు పోటీకి సిద్ధమయ్యారు.

భారీగా నామినేషన్లు..

నామినేషన్లకు చివరి రోజు కావడంతో శుక్రవారం అభ్యర్థులు భారీగా చేరుకున్నారు. జిల్లా కేంద్రంలో ఆయా నామినేషన్ కేంద్రాల వద్ద కోలాహలం నెలకొంది. మొదటి రోజు నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మూడు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థతో కలిపి మొత్తం 22 నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయి. ఇందులో తొలిరోజు బోధన్‌లో ఒక్క నామినేషన్ కూడా రాకపోవడం గమనార్హం. కానీ రెండో రోజు మాత్రం జిల్లా వ్యాప్తంగా జోరుగా నామినేషన్లు దాఖలయ్యాయి. జిల్లావ్యాప్తంగా 400 నామినేషన్లు స్వీకరించారు. ఇందులో నగరపాలక సంస్థలోనే 242 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇక మూడో రోజు వందల సంఖ్యలో నామినేషన్లను దాఖలయ్యాయి.

కామారెడ్డి జిల్లాలో..

కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో నామినేషన్ ప్రక్రియ ముగిసింది. మొదటి రోజు నో డ్యూ సర్టిఫికెట్లు అందక నామినేషన్ల ప్రక్రియ మందకొడిగా సాగినా.. గురువారం, శుక్రవారం నామినేషన్ కేంద్రాలు ఆశావహులతో కిక్కిరిసిపోయాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. ఒక్కో వార్డు నుంచి పదుల సంఖ్యలో నామినేషన్లు వేశారు.

స్క్రూటినీ.. ఉపసంహరణ..

నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో తదుపరి చర్యలకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ నెల 31న అభ్యర్థుల నామినేషన్లను స్క్రూటినీ చేయనున్నారు. 2వ తేదీన అభ్యంతరాలకు అవకాశం కల్పించారు. 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. మూడో తేదీ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించనున్నారు.

బీ ఫాం దక్కేదెవరికో..?

నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ఆయా పార్టీల ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రతి డివిజన్, వార్డు నుంచి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ బీఫాం ఆశించే అభ్యర్థులు భారీగానే ఉన్నారు. దీంతో సీట్లు ఎవరికి ఖరారవుతాయనే చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే పలువురు అభ్యర్థులు తమకు సీటు ఖాయమైందంటూ ప్రచారం చేసుకుంటున్నారు. కానీ ఇప్పటికీ ఏ పార్టీ అధికారికంగా మాత్రం ప్రకటించలేదు. బీ ఫాం మరో రెండు రోజుల్లో అందించే అవకాశం ఉన్నందున ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. కాగా.. పార్టీ టికెట్ ఖరారైన అభ్యర్థులు రంగంలోకి దిగనుండగా.. టికెట్ దక్కకపోయినా రెబల్‌గా బరిలోకి దిగాలని పలువురు యోచిస్తున్నారు. ఈ పరిణామం ఆయా పార్టీలకు తలనొప్పిగా మారనుంది. రెబల్ అభ్యర్థుల నామినేషన్ విత్ డ్రా చేయించడం ఆషామాషీ కాదని తెలుస్తోంది.

గాంధీజీ ఆదర్శాలను ప్రతిఒక్కరూ ఆచరించాలి

అక్షరటుడే, బాన్సువాడ: గాంధీజీ ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బాన్సువాదలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ ఆదర్శాలైన సత్యం, అహింస, అస్పృశ్యత నివారణలను ఆచరించడం నేటి సమాజానికి అత్యవసరమని పోచారం అన్నారు. కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

అక్షరటుడే, బాన్సువాడ : మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ తేదీన ఎన్నికల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. బాన్సువాడ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారుల శిక్షణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన జాగ్రత్తలపై అధికారులకు వివరంగా వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, ఎంఆవో నాగేశ్వరరావు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

బాల్కొండలో విద్యార్థులకు స్నాక్స్ ప్రారంభం

అక్షరటుడే బాల్కొండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం వేళల్లో స్నాక్స్, పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో బట్టు రాజేశ్వర్ విద్యార్థులకు స్నాక్స్ అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టిపెట్టాలి

అక్షరటుడే, ఆర్మూర్: యువత చెడువ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టిపెట్టాలని డీఈవో అశోక్ అన్నారు. జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పారిశ్రామిక వేత్త ఏనుగు దయానంద రెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా వాలీబాల్, కబడ్డీ టోర్నీకి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు చెడువ్యసనాలకు దూరంగా ఉండేందుకు పారిశ్రామిక వేత్త దయానంద్‌రెడ్డి క్రీడాపోటీల నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ రోజుల్లో సోషల్ మీడియా కారణంగా యువత త్వరగా చెడ వ్యసనాలకు అలవర్కుకుంటున్నారన్నారు. వీటిని దూరంగా ఉండేందుకు క్రీడల్లో పాల్గొనడం అత్యంత అవశ్యకమని సూచించారు. అనంతరం టోర్నమెంట్‌కు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన టోర్నీ నిర్వాహకులు ఏనుగు దయానంద్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. చేలమంచి క్రీడాకారుల మధ్య తన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. చదువుతోపాటు క్రీడల్లోనూ యువత రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఎంఈవో మూడెడ్ల శ్రీనివాస్, వసంత టూల్స్ కంపెనీ డైరెక్టర్ ఏనుగు రేణుక రెడ్డి, సర్పంచ్ పద్మ నాగరాజు, ఉపసర్పంచ్ తెడ్డు మహిపాల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి: కలెక్టర్

అక్షరటుడే, ఇందూరు: ప్రభుత్వ గురుకులాలు సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం ఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లాలో జరిగిన సంఘటన తరహా జిల్లాలో చోటు చేసుకోకుండా పిల్లల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. బాలికల హాస్టళ్లలో ఇతరులు ప్రవేశించకుండా కట్టడి చేయాలని, తల్లిదండ్రులు పన్నేసే ఇంటికి పంపాలని తెలిపారు. సీసీ కెమెరాలు తప్పనిసరిగా పనిచేసేలా చూడాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, నీటి సరఫరా, ఆహార పరిశుభ్రత, పౌష్టికాహారం అందించడానికి కాలాల్సిన ఏర్పాట్లను నిత్యం పర్యవేక్షించాలన్నారు. హాస్టల్ పరిసర ప్రాంతాల్లో పిచ్చిమొక్కలు, గడ్డి పెరగకుండా చూడాలని.. పాముకాటు పంటి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. క్రమం తప్పకుండా హాస్టళ్లలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజేయాలన్నారు. ఫుడ్ పాయిజన్ సమస్యను నివారించడానికి శానిటేషన్ సిబ్బందికి, వంట గదిలో పనిచేసే సిబ్బందికి తగిన సూచనలు చేయాలన్నారు. వంట పాత్రలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, నిలువ ఉంచిన నాన్‌వెజ్ అందించకూడదని ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రూ. 7.5 కోట్ల ఆస్తిపన్ను కట్టిన కార్పొరేటర్ అభ్యర్థి..

అక్షరటుడే, ఇందూరు: మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలను ఎన్నికల అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. ప్రధానంగా అభ్యర్థి నోడ్యూ సర్టిఫికెట్ కచ్చితంగా పొందాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా ఆస్తిపన్ను పూర్తిగా చెల్లించినట్లు ధ్రువపత్రాన్ని అందజేస్తారు. అయితే మున్సిపల్ కార్పొరేషన్‌లో ఓ అభ్యర్థి ఏకంగా రూ. 7.42 కోట్లకు పైగా మున్సిపల్ పన్ను బకాయిలు చెల్లించారు. అనంతరం నేడు ఎన్నికల నామినేషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ అంశం నగరంలోని తీవ్ర చర్చనీయాశంగా మారింది. మున్సిపల్ కార్పొరేషన్‌కు పోటీచేసే అభ్యర్థులు వందల్లో ఉండడంతో మున్సిపల్ కార్యాలయానికి గత మూడు రోజులుగా వరుస కట్టారు. పలువురు ఆశావహులు నోడ్యూ సర్టిఫికెట్ పొందేందుకు బారులు తీరారు. ఇన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆస్తిపన్ను బకాయిలు ఎన్నికల నిబంధనల కారణంగా క్లియర్ అవుతున్నాయని ఓ అధికారి పేర్కొన్నారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పన్ను సైతం తప్పనిసరిగా కట్టాల్సి వస్తుండడంతో అభ్యర్థులు సైతం ఏం చేయలేక బకాయిలు కట్టే పనిలో పడ్డారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమైన అభ్యర్థులు పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లిస్తున్నారు. ఇందులో భాగంగానే నగరంలోని ఓ డివిజన్‌కు చెందిన ఓ అభ్యర్థి సుమారు రూ. 7.42 కోట్లకు పైగా పన్ను బకాయిలను చెల్లించినట్లు సమాచారం. ఇలా వందల్లో ఉన్న అభ్యర్థులు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించడంతో కార్పొరేషన్‌కు రూ.కోట్లలో ఆదాయం వచ్చిపడింది.

నల్లూర్ ప్రాథమిక పాఠశాల తనిఖీ

అక్షరటుడే, ముప్కాల్: మండలంలోని నల్లూర్ ప్రాథమిక పాఠశాలను ఆర్మూర్ డివిజన్ నోడల్ అధికారి పి. విజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల స్థితిగతులు, మౌలిక వసతులు, తరగతుల నిర్వహణ, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల సామర్థ్యాలు తదితర అంశాలను పరిశీలించారు. అలాగే ఎఫ్ఎల్ ఎన్, ఎఫ్ఎల్ఎస్, జేన్‌లైన్ టెస్ట్, మిడ్‌లైన్ టెస్ట్, ఎఫ్ఏ, ఎస్ఏ ప్రశ్నప త్రాలు, వివిధ రకాల రిజిస్టర్లు, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా పరిశీలించి నాణ్యత, పరిశుభ్రతపై సూచనలు చేశారు. కార్యక్రమంలో పరిశీలన బృంద సభ్యులు రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

అక్షరటుడే, బాన్సువాడ: పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే క్రమశిక్షణతో చదవడం, సమయ నిర్వహణ, ఆత్మవిశ్వాసం చాలా ముఖ్యమని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. పట్ట ణంలోని రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్ట ళ్లలో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల కోసం విజయ స్ఫూర్తి-ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సబ్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి రోజూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుకోవాలని, కష్టపడి సాధన చేస్తే విజయం తప్పకుండా సాధ్యమన్నారు.

మున్సిపల్ ఎన్నికల వేళ ఆర్మూర్‌లో నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తు న్నాయి. అధికార, పోలీస్ అధికార యంత్రాం గాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ప్రతిపక్ష నాయకులు విరు చుకుపడుతున్నారు. దీంతో పట్టణంలో రాజకీయం రసకందాయంగా మారింది.

– అక్షరటుడే, ఆర్మూర్

నేతల మధ్య మాటల యుద్ధం..

■ కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ ■ రసకందాయంగా ఆర్మూర్ రాజకీయం

పట్టణంలో అధికార పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆరోపిస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏబీ చిన్న (శ్రీనివాస్) స్పందిస్తూ పదేళ్ల బీఆర్ ఎస్ హయాంలో తీవ్ర అవినీతి జరిగిందంటూ దుయ్య బడుతున్నారు. మరోవైపు బీజేపీ నాయకులు మాత్రం తమ పని తాను చేసుకుంటూ ప్రజాక్షేత్రంలో ముందుకు కదులుతున్నారు.

పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ల విషయంలో..

పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ల విషయంలో పోలీస్, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్నారని జీవన్‌రెడ్డి ఆరోపించారు. సర్టిఫికెట్లను కాంగ్రెస్ నాయకులకు నిమిషాల్లో జారీ చేసి, బీఆర్ఎస్ నాయకులను ఇబ్బందులు గురి చేశారన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఆర్మూర్ ఏసీపీ కార్యాలయం ఎదుట ధైర్నాయించి తన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజవర్గ ఇన్‌ఛార్జి వినయ్ రెడ్డితో పాటు టీపీసీసీ అధికార ప్రతినిధి ఏబీ చిన్నపై ఘాటుగా విమర్శించారు. చిన్న,పెద్ద వసూల్ రెడ్డి అంటూ జీవన్ రెడ్డి విమర్శించారు.

జీవన్ రెడ్డి వ్యాఖ్యలకు స్పందిస్తూ..

దీంతో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏబీ చిన్న సైతం గురువారం సాయంత్రం తన నివాసంలో ప్రెస్‌మీట్ నిర్వహించి జీవన్ రెడ్డి తీరును ఎండగట్టారు. తాను ఎవరిని బెదిరించానో నిరూపిస్తే రాజకీయాల్లోంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. .. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని విమర్శించే స్థాయి జీవన్ రెడ్డికి లేదని ఘాటుగా సమాధానం ఇచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆర్మూర్‌లో మాజీ ఎమ్మెల్యే తన తమ్ముడితో కలిసి చేసిన వసూళ్లను ప్రజలు మర్చిపోలేరని వ్యాఖ్యానించారు. గతంలో తనపై సైతం అక్రమ కిడ్నాప్ కేసు పెట్టి వేధించారంటూ ఏబీ చిన్న జీవన్ రెడ్డిపై తీవ్రంగా మండిపడ్డారు. జీవన్ రెడ్డి తన భాష మార్చుకోవాలని హితవు పలికారు.

కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

ప్రస్తుతం ఆర్మూర్‌లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ మాటల యుద్ధం సాగుతోంది. ఆర్మూర్‌లో తామే గెలిచి మున్సిపాలిటీపై జెండా ఎగరేస్తామని కాంగ్రెస్ అంటుంటే.. పదేళ్లలో ఆర్మూర్‌ను తామే అభివృద్ధి చేశామని ప్రజలు తమకే పట్టం కడతారని బీఆర్ఎస్ నేతలు దృఢ సంకల్పంతో ఉన్నారు. మరోవైపు బీజేపీ నేతలు సైతం తమదే గెలుపు అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆర్మూర్ ఓటర్లు ఏ పార్టీకి పట్టం కడతారో వేచి చూడాలి.

శివస్వాముల పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

అక్షరటుడే, ఎల్లారెడ్డి: మండలంలోని రుద్రారంలో శివస్వాముల ఆధ్వర్యంలో పడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మెట్ల పూజ నిర్వహించి భజనలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శివ స్వాములు పడిపూజ లో పాల్గొని శివనామస్మరణం చేశారు. పడిపూజ సందర్భంగా భక్తి గీతాలు, భజనలు నిర్వహిం చారు. కార్యక్రమంలో శివస్వాములు, భక్తులు తది తరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి

అక్షరటుడే, బాల్కొండ: విద్యార్థుల అభ్యసనాభి వృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఎంఈవో బట్టు రాజేశ్వర్ అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండలో నిర్వహించిన సామూహిక పాఠశాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాబోయే పదోతరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తే మెరుగైన ఫలితాలు సాధించ వచ్చన్నారు. వివిధ స్థాయిలో ఉన్న విద్యార్థులను పరిగణనలోకి తీసుకొని, ఉపాధ్యాయులు సరైన కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. సమావేశంలో రాష్ట్రస్థాయి విషయ నిపుణులు, పర్యకోకేల అష్టాపథాని ఓం ప్రకాశ్, సముదాయ సమావేశ కార్యదర్శి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్‌సింగ్ పాత్ర ఎంతో కీలకం

అక్షరటుడే, బాన్సువాడ : భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్‌సింగ్ పాత్ర ఎంతో కీలకమని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. బీర్కూర్ మండల కేంద్రంలో శుక్రవారం భగత్‌సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా ఆయన చూపిన తెగువతోనే ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిందన్నారు. బ్రిటిష్ పాలకులను గడగడలాడించి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో భగత్ సింగ్ చేసిన త్యాగాలు మరువలేనివని గుర్తు చేశారు. నేటి యువత భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని హన్మంత్ షిండే పిలుపునిచ్చారు. యువత నన్మార్గంలో నడిచినప్పుడే దేశం అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. నేటి యువత సోషల్ మీడియా లో ఎక్కువ సేపు గడపకుండా భవిష్యత్తు కోసం బాటలు వేసుకునే విధంగా ప్రణాళికలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ధర్మతేజ, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, విద్యార్థి సంఘాల నాయకులు శ్రీకాంత్, కృష్ణ, శివకుమార్, నవీన్ కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరాలి

అక్షరటుడే, ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగ రుతుందని మాజీ ఎంపీ బీబీ పాటిల్, పార్టీ రాష్ట్ర నాయకుడు బాణాల లక్ష్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎల్లా రెడ్డిలో శుక్రవారం బీజేపీ మున్సిపల్ అభ్యర్థులకు మద్దతుగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణాల లక్ష్మారెడ్డి మా ట్లాడుతూ.. ఎల్లారెడ్డి మున్సిపాలిటీపై భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. 12 వార్డులకు గాను 12 వార్డుల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతికార్యకర్త కష్టపడాలని సూచించారు. పీఎం నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకా లను గడపగడపకు తీసుకెళ్లి ఓట్లు అడగాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలను గడపగడపకు వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని బాణాల సూచించారు. తద్వారా వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్‌రావ్, ఆసెంబ్లీ కన్వీనర్ లింగారావు, సీనియర్ బీజేపీ నాయకులు దేవేందర్, మర్రి బాల కిషన్, ఎల్లా రెడ్డి మండల అధ్యక్షుడు సర్సింలు, పట్టణ అధ్యక్షుడు రాజేష్, ఎల్లారెడ్డి మాజీ మండల అధ్యక్షుడు ఎస్ఎస్ రెడ్డి, గిరిజన మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు రవి, ఎల్లారెడ్డి మాజీ పట్టణ అధ్యక్షుడు సతీష్, హోటల్ శీను, కిష్టయ్య, నవీన్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏడో డివిజన్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న రామల్లి గోపి

26వ డివిజన్ అభ్యర్థిగా బంటు రాము

8వ డివిజన్ అభ్యర్థిగా మరం పవన్..

ముగిసిన నామినేషన్ల ఘట్టం

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కీలకమైన నామినేషన్ల ఘట్టం శుక్రవారం ముగిసింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. ఇందుకోసం అభికారులు ఏర్పాట్లు చేశారు. పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. – అక్షరటుడే, నెట్‌వర్క్

48వ డివిజన్ అభ్యర్థిగా సొమల ప్రసన్న సత్యపాల్

ఐదో డివిజన్ అభ్యర్థిగా చామకూర నవనీత్ రెడ్డి..

55వ డివిజన్ అభ్యర్థిగా బబ్లూ ఖాన్

ఆరో డివిజన్ అభ్యర్థిగా శివలింగాల ఉమారాణి..

ఎనిమిదో డివిజన్ అభ్యర్థిగా యాదల నరేశ్ యాదవ్..

50వ డివిజన్ అభ్యర్థిగా కుందారపు రంజిత్

7వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా బగ్గని అజయ్

51 డివిజన్ అభ్యర్థిగా నాగరాజ్..

ఏడో డివిజన్ అభ్యర్థిగా శ్రవణ్ కుమార్..